ఆదిత్యలో గ్లోబల్ ఆపర్చునిటీస్‌పై సెమినార్

ప్రజాశక్తి-గండేపల్లి

ఆదిత్య యూనివర్శిటీ ఇంటర్నేషనల్ రిలేషన్స్ విభాగం ఆధ్వర్యాన అన్‌లాకింగ్ గ్లోబల్ ఆపర్చునిటీస్ : నావిగేటింగ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అనే అంశంపై సెమినార్ శుక్రవారం నిర్వహించారు. ఈ ఈవెంట్ విద్యార్థులకు విదేశాలలో విద్యను అభ్యసించడంపై సమగ్ర మార్గనిర్దేశం చేయడం, అవసరమైన దశలు, అందుబాటులో ఉన్న అవకాశాలను హైలైట్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఎస్.రామారాజు, కమలాకర్ రావు ఉన్నారు. ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎన్. సతీష్‌రెడ్డి, డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం.బి.శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, డీన్ డాక్టర్ పి.ఎస్.రంజిత్, డాక్టర్ మహ్మద్ తాజ్ పాల్గొన్నారు.

చికెన్ ధరలు ఢమాల్

- కార్తీక మాసం ఎఫెక్ట్‌తో నేల చూపులు
- రిటైల్ ధర రూ.180, లైవ్ రూ.140
- నష్టాల బాటలో పౌల్ట్రీ రైతులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

చికెన్ ధరలు నేలను తాకాయి. రిటైల్ ధర రూ.180 కాగా లైవ్ చికెన్ రూ.140 మించడంలేదు. రైతు ధర రూ.108కి చేరింది కార్తీక మాసం ప్రభావంతో ధరలు నేల చూపులు చూస్తున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. ఓ వైపు పెరుగుతున్న మేత ధరలు, విద్యుత్ ఛార్జీలకు తోడుగా కోళ్ల ధరలు నిలకడలేమి వంటి పరిణామాలు ఈ పరిశ్రమపై ఆధార పడిన వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. ఏడాదిలో మూడు నెలలు పౌల్ట్రీ పరిశ్రమ ఆశాజనకంగా ఉంటుంది. మిగతా తొమ్మిది నెలల పాటు ఇదుగూ పరిస్థితి ఉంటుంది. కోళ్ల పెంపకానికి అయ్యే ఖర్చు, వచ్చే ఆదాయానికి సరిపోతుండటంతో శ్రమ వధా అవుతుందని పౌల్ట్రీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో వ్యవసాయం తరువాత పెద్ద పరిశ్రమగా పౌల్ట్రీ ఉంది. సుమారు 300 పౌల్ట్రీ ఫారాలు ఉండగా, దాదాపు 1.40 కోట్ల కోళ్ల పెంపకం అవుతోంది. కిలో కోడి పెంపకానికి, మార్కెట్ చేరుకోవడానికి రవాణా ఖర్చు రూ.120 కాగా రైతు ధర రూ.108 నుంచి రూ.130లకు మాత్రమే పరిమితమవుతోంది. కేజీ బాయిలర్ కోడి శనివారం రైతు ధర రూ.108 కాగా రిటైల్ రూ.140కి చేరింది. కేజీ చికెన్ ధర రూ.180 కాగా స్కిన్ లెస్ రిటైల్ మార్కెట్లోరూ.200 చొప్పున విక్రయాలు జరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో 300 పౌల్ట్రీ ఉండగా, 1.40 కోట్ల కోళ్ళ పెంపకం అవుతోంది. రాష్ట్రంలో ఐదు కోట్ల కోళ్ల పెంపకం సరాసరిగా ఉత్పత్తి జరుగుతుందని అంచనాగా తెలుస్తుంది. దీనిలో 30శాతం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉత్పత్తి జరుగుతుంది. ప్రత్యక్షంగా 20 వేలమంది, పరోక్షంగా మరో 20 వేల మంది మొత్తం 40 వేల మంది ఉపాధి పొందుతున్నారు. ఈ పరిశ్రమకు లారీ పరిశ్రమ అనుబంధంగా ఉపాధి లభిస్తుంది. రైతుల వద్ద కోళ్లను కొనుగోలు చేసి లారీ యాజమాన్యాలు ఒడిశా, బీహార్, బెంగాల్ రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంటాయి. అత్యధికంగా ఎగుమతి జరిగే బీహార్, బెంగాల్, ఒడిశా ప్రాంతాల్లో అక్కడ ప్రభుత్వాలు ప్రోత్సాహం ఫలితంగా పౌల్ట్రీ ఉత్పత్తి ఘననీయంగా పెరిగింది. ఈ ప్రభావం జిల్లాలోని పౌల్ట్రీ పరిశ్రమపై గోరుచుట్టుపై రోకలి పోటు లా మారింది. గత రెండేళ్లుగా కోళ్ల ఫారాలలో బ్యాచ్‌లు వేసేందుకు రైతులు వెనకడుగు వేస్తున్నారు. ఏటా పెట్టుబడి ఖర్చులు పెరిగిపోవటం రాబడి క్రమ క్రమంగా తగ్గిపోవటమే కారణమని రైతులు చెబుతున్నారు.

కోడి పిల్ల ధర రూ.35 కాగా లేబర్ చార్జీ రూ.6,మెడిసిన్ ఖర్చు రూ.10, కరెంట్ బిల్లు రూ.1, పరిపాట్లకు రూ.5,ఇతర ఖర్చులు రూ.3, ట్రేడర్ తరుగుదల కింద రూ.40, మొత్తంగా రెండు కిలోల కోడి పెంపకానికి రూ.240 చొప్పున ఖర్చు అవుతోంది.కిలో లైవ్ కోడి రూ.130 చొప్పున విక్రయిస్తే కొంత మేర ఆశాజనకంటా ఉన్నట్టేనని రైతులు చెబుతున్నారు. కోళ్లఫాంలో 10వేల కోళ్లను పెంచితే కోడికి(2కిలోలు) రూ.240 ఖర్చవుతోంది. కోళ్ల పెంపకానికి మొక్కజొన్న, సోయా దాణాను అధికంగా వాడుతుంటారు. మొక్కజొన్న దాణా టన్నుకు ఏడాదిలో రూ.18వేల నుంచి రూ.25వేలు, సోయా రూ.50వేల నుంచి రూ.80వేలకు పెరిగింది. దీంతో దాణా ఖర్చు రెట్టింపైంది. అదే స్థాయిలో కోడి ధర పెరగకపోవడంతో నష్టాలు వస్తున్నాయని రైతులు వాపోతున్నారు.సాధారణంగా రెం డు నెలల కోళ్ల కోడి ఎదిగేందుకు రెండు నెలల సమయం పడుతుంది. ఈ కాలంలో కోడి మూడున్నర కిలోల దాణా తింటుంది. కిలో దాణాకు రూ.60 వ్యయం అనుకుంటే, మూడున్న ర కిలోలకు రూ.210 వరకు ఖర్చు వస్తుంది. దీంతో బ్యాచ్‌లు వేసేందుకు రైతులు వెనకడుగు వేస్తున్నారు.

కొత్త బ్యాచ్‌లు వేయలేదు

చికెన్ ధరలు ఏడాదిలో ఒకటి లేదా రెండు నెలలు మాత్రమే గిట్టుబాటు ధర వస్తుంది. మిగిలిన కాలమంతా నష్టాలు తప్పటంలేదు. కొత్త బ్యాచ్‌లు వేసి ఉంటే ఇంకా నష్టం జరుగుతుంది. లేని పక్షంలో ధరలు ఇంకా నేలను తాకే అవకాశాలు లేకపోలేదు. ప్రభుత్వ ప్రోత్సాహం లేక తొలుత పౌల్ట్రీ రంగం నష్టపోవటంతో పాటు అనుబంధ వ్యాపారాలపైనా ప్రభావం చూపుతోంది. ఉపాధి దెబ్బతింటోంది.

- కె.శ్రీనివాసరావు, చికెన్ హోల్‌సేల్ వ్యాపారి

ప్రజాపోరు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బృందం

సిపిఎం ప్రజాపోరు ప్రారంభం

ప్రజాశక్తి-కాకినాడ

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రజా పోరు కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక జెఎన్‌టియు ఎదురుగా ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద పార్టీ నాయకులు ప్రారంభించారు. సిపిఎం నగర కమిటీ సభ్యుడు కె.సత్తిరాజు, ట్రేడ్ యూనియన్ నేత సిహెచ్.రాజకుమార్ మాట్లాడుతూ కేంద్రంలో పదేళ్లుగా బిజెపి మోడీ పాలనలో మహిళలు, చిన్నారులపై హత్యాచారాలు పెరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల కష్టంతో సృష్టించిన విశాఖ ఉక్కు వంటి ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని తెలిపారు. దేశం ఈరోజు పెద్ద ఎత్తున నిరుద్యోగ సమస్య ఎదుర్కొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు భర్తీ చేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికులకైనా కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక హామీని అమలు చేయకపోగా సాధారణ ఇసుక సరఫరాను కూడా నిలిపివేయడం వల్ల ఇంటి నిర్మాణ యజమానులు బాధపడడమే కాక, భవన నిర్మాణ కార్మికులు ఆకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఉచిత ఇసుక హామీని చిత్తశుద్ధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 8వ తేదీ నుండి నవంబర్ 14వ తేదీ వరకు నగరంలో వివిధ ప్రాంతాల్లో ప్రజలను కలుసుకొని కరపత్రాలు పంచుతూ, ప్రభుత్వ విధానాలు తెలియజేస్తూ, ప్రజలు చెప్పేది వింటూ క్యాంపెయిన్ నిర్వహిస్తామన్నారు. 15వ తేదీ ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో ప్రజలు భాగస్వాములు కావాలని, సిపిఎం ఆదరించాలని కోరారు. సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, మలకా వెంకట రమణ, కె.సత్తిబాబు, చంద్రమళ్ల పద్మ, నర్ల ఈశ్వరి, మేడిశెట్టి వెంకటరమణ, మంగళగిరి ఏసు, డి.జనార్ధన్, ఎం.రవి, డి.దుర్గా ప్రసాద్, టి.రాణి, ఏసూరి శ్రీనివాస్, మహేష్ పాల్గొన్నారు.

న్యాయం కోసం భార్య మౌన పోరాటం

ప్రజాశక్తి-పిఠాపురం

తనకు న్యాయం చేయాలని తన భర్త తనకు కావాలంటూ ఇద్దరు చిన్నపిల్లలతో కలిసి స్థానిక ఎస్ఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం భర్త ఇంటి ముందు భార్య మౌన పోరాటానికి దిగింది. కపిలేశ్వరం మండలం వెదురుమూడి గ్రామానికి చెందిన సౌమ్యలక్ష్మికి 2017లో రాజమండ్రి లలితా నగర్‌కు చెందిన వి.రామలక్ష్మణ్ కుమార్‌తో వివాహం అయ్యింది. వారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెళ్లయిన నాటి నుంచి భర్త, అత్తింటి వారు అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తూ వచ్చారని సౌమ్యలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అంగర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. రామలక్ష్మణ్ కుమార్ నివాసాలు మారుస్తూ వేరే మహిళతో సహజీవనం చేస్తున్నాడని ఆరోపించారు. తమ కుమార్తెకు న్యాయం జరిగే వరకు మౌన పోరాటం సౌమ్యలక్ష్మి తల్లిదండ్రులు తెలిపారు.

సౌమ్యలక్ష్మికి న్యాయం చేయాలని ఐద్వా రాష్ట్ర నాయకురాలు సిహెచ్.రమణి డిమాండ్ చేశారు. సౌమ్యలక్ష్మిని ఐద్వా, ప్రజా సంఘాల నాయకులు కలిసి మద్దతు తెలిపారు. ఈ విషయమై సిఐ శ్రీనివాస్‌తో ఫోన్‌లో మాట్లాడారు. నాయకురాలు కె.మణి, నాగు, కోనేటి రాజు, కరణం విశ్వనాథం, కె.నాగేశ్వరరావు, కె.చిన్న ఉన్నారు. సౌమ్యలక్ష్మికి టిడిపి కాకినాడ టిడిపి మహిళా అధ్యక్షురాలు సత్యభామ, జనసేన నేత వెంకటలక్ష్మి మద్దతు తెలిపారు.

పిల్లలతో కలిసి మౌన పోరాటం చేసున్న సౌమ్యలక్ష్మి

పెద్దాపురం ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేస్తాం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ప్రభుత్వాసుపత్రిని ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం పెద్దాపురంలో బిజెపి నియోజకవర్గ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెద్దాపురం ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామన్నారు. 2019 నుండి 2024 వరకు రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖలో రూ.వేల కోట్ల బిల్లులు బకాయిలు ఉన్నాయన్నారు. ఈ బిల్లులను ప్రస్తుతం చెల్లిస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చి ఐదు నెలల కాలంలో మెడిసిన్ బిల్లుల బకాయిలు రూ.900 కోట్లు, ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.2500 కోట్లు, మెడికల్ కళాశాలలు, ఇతర బిల్లులు రూ.2100 కోట్లు చెల్లిస్తున్నామన్నారు. ప్రాధాన్యతా క్రమంలో ఆసుపత్రుల ఆధునికీకరణ జరుగుతుందన్నారు. జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు, తుమ్మల పద్మజ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, గొరకపూడి చిన్నయ్య దొర, చెరుకూరి రామ్ కుమార్, దుర్గా మోహన్ రావు, విత్తనాల వెంకటరమణ పాల్గొన్నారు.

సామర్లకోటలో మాట్లాడుతున్న తహశీల్దారు

గ్రామసభలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - సామర్లకోట, పెద్దాపురం

గతంలో నిర్వహించిన రీ సర్వే సందర్భంగా ఏర్పడిన సమస్యల పరిష్కారానికి తాజాగా చేపడుతున్న రీ సర్వే గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సామర్లకోట తహశీల్దారు కొవ్వూరి చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. పవర పంచాయతీ భవనం వద్ద శుక్రవారం రీ సర్వే గ్రామసభలో ఆయన మాట్లాడారు. పలు సమస్యలపై 20 దరఖాస్తుల అందినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ వై.శ్రీనివాస్, మండల సర్వేయర్ పి.సీతారామా చార్యులు, గ్రామ సర్వేయర్లు- సృజన దేవి, రాజామణి, మోషే రాజు, ఆర్.సత్యవేణి, టి.సుబ్బారావు, ఎస్. పద్మనాభం పాల్గొన్నారు. రెవెన్యూ రికార్డులలో తప్పులను సరిదిద్దేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నామని తహశీల్దారు సిహెచ్. వెంకటలక్ష్మి అన్నారు. మర్లావ పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ తోట రామకృష్ణ అధ్యక్షతన జరిగిన రీ సర్వే గ్రామసభలో ఆమె మాట్లాడారు. ఈ సభలో డివిజనల్ సర్వేయర్ శివ ప్రసాద్, మండల సర్వేయర్ సామోరు, గ్రామ సర్వేయర్ అరవింద్, విఆర్ఒ సుబ్రహ్మణ్యం, యాళ్ల రామకృష్ణ, కారెపు గాంధీరావు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

కౌన్సిలింగ్ చేస్తున్న సిఐ కృష్ణ భగవాన్

మహిళలపై వేధింపులకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి -సామర్లకోట

పాఠశాలలకు వెళ్లే విద్యార్థినులు, మహిళల పట్ల ఎవరైనా వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సామర్లకోట సిఐ కృష్ణ భగవాన్ హెచ్చరించారు. శుక్రవారం వేట్లపాలెంలో మంగయమ్మ కాలనీ నుంచి హైస్కూలుకు వెళ్లే రహదారిలో కొందరు వ్యక్తులు గుమిగూడి దారిన వెళ్లే విద్యార్థినులు, మహిళలను వేధిస్తున్నట్టు సమాచారంతో సిఐ ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా యువకులకు, పెద్దలకు సిఐ కౌన్సెలింగ్ ఇచ్చారు.

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట శివారు రంగవల్లి నగర్‌లో అగ్నిప్రమాద బాధితులను ఆదుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఎపి రైతు కూలీ సంఘం, ఎపిఆర్‌సిఎస్, ఎఐఎఫ్‌టియు నాయకులు బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. కాలిపోయిన ఇల్లును పరిశీలించారు. ఈ సందర్భంగా కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ భద్రాసి శివ పిల్లలతో ఆసుపత్రికి వెళ్లిన సమయంలో విద్యుత్ సార్క్ సర్క్యూట్‌తో ఇల్లు కాలిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో వల్లూరి రాజబాబు, కుంచే అంజిబాబు, కర్నాకుల రామలింగేశ్వర రావు, బి.సురేష్, జాను, డాన్ శ్రీను, సోమరాజు, అర్జున్ పాల్గొన్నారు.

శంకవరం రత్నగిరి కొండపై హైకోర్టు జడ్జి

రత్నగిరిపై పాట్నా హైకోర్టు జడ్జి పూజలు

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం కొండపైన పాట్నా హైకోర్టు జడ్జి అనుపమ కుటుంబ సమేతంగా శుక్రవారం పూజలు చేశారు. స్వామి వారి వ్రతం ఆచరించి దర్శించుకున్నారు. జడ్జి దంపతులకు స్వామి వారి జ్ఞాపక, ప్రసాదాన్ని అందజేశారు.

గోవలంకలో జ్వరపీడితుల సర్వే

ప్రజాశక్తి-తాళ్లరేవు

మండలంలోని గోవలంకలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం డ్రై డే నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి జ్వర పీడీతుల వివరాలు సేకరించారు. సర్పంచ్ కోరుకొండ సింహాద్రమ్మ పర్యవేక్షణలో వీధులన్నీ శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించారు. వ్యాధులు నివారణకు కాచి చల్లార్చిన నీరు తాగాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బంది ప్రజలకు జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది బొడ్డు కుమార్, లక్ష్మి, రంజన్, ఇళ్ల శ్రీను, ఎం.రమేష్, కె.ఆంజనేయులు, శిరీష, వెంకటలక్ష్మి, పార్వతి, శాంతి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

100 పడకల ఆసుపత్రిగా మార్చాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ప్రాంతీయ ఆసుపత్రిని వెంటనే 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి వద్ద ధర్నా చేశారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ సతీష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి.క్రాంతికుమార్ మాట్లాడుతూ 15 ఏళ్ల క్రితమే ఈ ప్రాంతీయ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివద్ధి చేస్తామని రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారన్నారు. 15 ఏళ్లు గడిచినా ప్రభుత్వాలు మారుతున్నా ఈనాటికీ ఆ హామీని నెరవేర్చలేదన్నారు. ఇప్పుడు ప్రజాప్రతినిధులను దీనిపై ప్రశ్నించినా సరైన స్పందన కనిపించడం లేదన్నారు. డివిజన్ కేంద్రంలో ఉన్న ఈ ఆసుపత్రికి ప్రతిరోజూ 500 మంది వైద్య సేవల కోసం వస్తున్నారన్నారు. గతంలో ఉప ముఖ్యమంత్రిగా, ప్రస్తుతం ఎంఎల్‌ఎగా ఉన్న నిమ్మకాయల చినరాజప్ప ఈ ఆసుపత్రిని ఏరియా ఆసుపత్రిగా మారుస్తామని చెప్పి భవనం నిర్మించారు తప్ప వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయలేదన్నారు. పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి 100 పడకల ఆసుపత్రి ప్రతిపాదనల తర్వాత అనపర్తి, నేడు పిఠాపురం ఏరియా ఆసుపత్రులుగా మార్చారన్నారు. కానీ పెద్దాపురం ఆసుపత్రి మాత్రం ప్రతిపాదనల స్థాయిలోనే మిగిలిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నీలపాల సూరిబాబు, సిరపరపు శ్రీనివాస్, కేదారి నాగు, డి.సత్యనారాయణ, డి.కృష్ణ, కూనిరెడ్డి అప్పన్న, నెక్కల నరసింహమూర్తి, చింతల సత్యనారాయణ, వడ్డి సత్యనారాయణ, గడిగట్ల సత్తిబాబు, సిరపరపు మరిడియ్య, యాసలపు రమేష్,డి సత్యవతి, జి.పెంటయ్య పాల్గొన్నారు.

పెద్దాపురం ఆసుపత్రి వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

పంచాయతీ కార్మికులకు ఏళ్ల తరబడి వేతనాలు బకాయి ఉన్నాయని, వాటని వెంటనే చెల్లించాలని పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మేడిశెట్టి వెంకటరమణ, సిఐటియు జిల్లా కార్యదర్శి చెక్కల రాజకుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ సక్రమంగా అమలు చేయడం లేదని, తక్షణమే కార్మికులందరికీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాకినాడ చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న పంచాయతీల్లో ఇంద్రపాలెం, సర్పవరం పంచాయితీలో నాలుగు నెలలు, వలసపాకల పంచాయతీలో రెండు నెలలు, తూరంగి పంచాయతీలో ఒక నెల వేతనాలు ఇవ్వాలన్నారు. వెంటనే డిపిఒ తగు చర్యలు తీసుకోకుంటే ఆందోళనకు సిద్ధపడతామని హెచ్చరించారు.

నైపుణ్య గణనపై సిబ్బందికి శిక్షణ

జిల్లాలోని పలుచోట్ల సచివాలయ సిబ్బందికి శుక్రవారం నైపుణ్య గణనపై శిక్షణ ఇచ్చారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

పెద్దాపురం ప్రతి గ్రామంలో నిర్వహించనున్న నైపుణ్య గణన 2024 సర్వేపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ సత్యనారాయణమూర్తి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది, పంచాయితీల కార్యదర్శులకు నైపుణ్య గణనపై నిర్వహించిన శిక్షణా తరగతుల్లో ఆయన ప్రసంగించారు. వరప్రసాద్, చంద్రశేఖర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోట ఎంపిడిఒ కాదా హిమ మహేశ్వరి గ్రామ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. నారాయణమూర్తి, హరి నారాయణ, భైరవమూర్తి, డిటి పద్మజ పాల్గొన్నారు.

గండేపల్లి ఎంపిడిఒ నాతి బుజ్జి ఆధ్వర్యంలో మండలంలో ఉన్న 150 మంది సచివాలయం సిబ్బందికి రెండు విడతలుగా శిక్షణా తరగతులు నిర్వహించారు. రాజీవ్, ఎఒ చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

కాజులూరు ఎంపిడిఒ జె.రాంబాబు ఆధ్వర్యాన శిక్షణ నిర్వహించారు. రామ్ విలాస్, శ్రీనివాసులు, నాగేశ్వరరావు, రవిప్రసాద్ పాల్గొన్నారు.

గొల్లప్రోలు ఎంపిడిఒ కె.స్వప్న ఆధ్వర్యాన శిక్షణ కార్యక్రమంలో జె.శివరామకృష్ణ మాట్లాడుతూ 20 నుంచి 42 ఏళ్ల వయస్సు గల వారు స్కిల్ నైపుణ్యాభివద్ధి నేర్చుకోగలరని అలాంటి వారిని గుర్తించాలని తెలిపారు. ఎం.వీరబాబు, ఎం.లక్ష్మణరావు శిక్షణ ఇచ్చారు.

కాజులూరులో ఉద్యోగులతో మాట్లాడుతున్న ఎంపిడిఒ రాంబాబు

గొల్లప్రోలులో శిక్షణలో పాల్గొన్న సచివాలయ ఉద్యోగులు

పంపానదిలో పంటు ట్రయల్ రన్

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరంలో కొండ దిగున ఉన్న పంపానదిలోపై స్వామివారి తెప్ప ఉత్సవానికి పంటును శుక్రవారం ట్రయల్ రన్ నిర్వహించారు. శుక్రవారం దేవస్థానం ఎలక్ట్రికల్ అధికారులు స్వామివారికి ఈ నెల 13న క్షీరాబ్ధి ద్వాదశి రోజున నిర్వహించే నౌక విహారయాత్రకు వినియోగించే పంటు సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా ట్రయల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, ఎలక్ట్రికల్ డిఇ సత్యనారాయణ, ఎఇ చౌదరి పాల్గొన్నారు

ధర్నా చేస్తున్న విద్యార్థి నాయకులు

విద్యార్థిని అదృశ్యంపై ధర్నా

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

ప్రత్తిపాడులో ప్రైవేట్ కళాశాలలో విద్యార్థిని అదృశ్యంపై పిడిఎస్‌యు ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సతీష్ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు అధికంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల పట్ల నిర్లక్ష్య వైఖరి కనబరుస్తున్నారని విమర్శించారు. ప్రైవేట్ కాలేజీలో అమ్మాయి అదృశ్యమై 17 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

స్థలాలను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ కొండబాబు

రూ.100 కోట్ల విలువైన భూమి కబ్జా

ప్రజాశక్తి-కాకినాడ

చేంజ్ ఆఫ్ ల్యాండ్ పేరుతో సుమారు రూ. వంద కోట్ల విలువ చేసే స్థలాన్ని మాజీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు కబ్జా చేశారని సిటీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు ఆరోపించారు. శుక్రవారం కాకినాడలో బ్యాంకుపేట, శ్రీవిద్య కాలనీ స్థలాన్ని ఎంఎల్ఎ కొండబాబు పరిశీలించారు. ద్వారంపూడి కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూరేలా జిఒ తీసుకువచ్చి విలువైన ప్రభుత్వ భూమిని కాజేశారన్నారు. ఈ విషయాన్ని సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి పేద ప్రజలకు ఇళ్లు కట్టే విధంగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, బంగారు సూర్యావతి సత్యనారాయణ, పొంగా బుజ్జి, గదుల సాయిబాబా, చింతలపూడి రవి, ఒమ్మి బాలాజీ, అమన్ జైన్, రిక్కా లక్ష్మి, కోడూరి పెద్ద, రెడ్నం సత్తిబాబు, పందిరి బాబీ, అమలకంటి బలరాం పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రెండు గేదెలు అపహరణ

ప్రజాశక్తి-కడియం

కడియం మండలం దుళ్ల గ్రామంలో బేదంపూడి రామకృష్ణకు చెందిన మకాంలో రెండు గేదెలు, రెండు దూడలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకుని పోయినట్లు కడియం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ బి.నాగదుర్గాప్రసాద్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి - అమలాపురం

అల్లవరం మండలం బోడసకుర్రు వంతెన వద్ద గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగాచ మరో వ్యక్తి తీవ్ర గాయాల పాలయ్యాడు. ఈ రోడ్డు ప్రమాదంలో మామిడికుదురు మండలం దొడ్డవరం గ్రామానికి చెందిన కాంగ్రేకుల సత్యనారాయణ సంఘటనా స్థలంలో చనిపోయాడు. మరొకరికి తీవ్ర గాయాలు కాగా అతనిని అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేపట్టారని అమలాపురం సిఐ పి.వీరబాబు, అల్లవరం సబ్ ఇన్‌స్పెక్టర్ హరీష్ తెలిపారు.

చోరీ కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

చోరీ కేసుల్లో నిందితుని అరెస్టు చేసిన రూ.5 లక్షల సొత్తు స్వాధీనం చేసుకున్నుట్ట కాకినాడ రూరల్ సిఐ డిఎస్ చైతన్య కృష్ణ తెలిపారు. ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత నేరస్తుడు బత్తుల లక్ష్మణరావును తూరంగి రోడ్డు బాలయోగి సెంటర్ వద్ద అరెస్టు చేసినట్టు తెలిపారు. అతడిని రిమాండ్‌కు తరలించినట్టు తెలిపరాఉ. ఈ సమావేశంలో ఇంద్రపాలెం ఎస్ఐ కె.వీరబాబు, క్రైమ్ పోలీసులు పాల్గొన్నారు.

పోక్సో కేసులో నిందితుని అరెస్టు

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

మండలంలో రాచపల్లి గ్రామానికి చెందిన 8వ తరగతి బాలిక కిడ్నాప్ కేసులో నిందితుని అరెస్టు చేసినట్లు సిఐ సూర్య అప్పారావు తెలిపారు. బాలికను అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పెదిరెడ్డి కృపారాజు తన కూతురు, కొడుకుతోపాటు రోజూ స్కూల్‌కు ఆటోలో తీసుకు వెళుతూ బాలికకు మాయ మాటలు చెప్పి కిడ్నాప్ చేశాడని సిఐ తెలిపారు. అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

కాలువలో దూకి వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట శివారు గోకవరం రోడ్డులో ఉన్న పోలవరం కాలువలో దూకి వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. సిఐ వైఆర్‌కె శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం స్థానిక సత్యవేణి పేటకు నక్కా ఏసమ్మకు తొలుత ఒక వ్యక్తితో వివాహం అయ్యింది. అనంతరం వారు విడాకులు తీసుకున్నారు. జగ్గంపేటకి చెందిన వెలుగుల వీరదుర్గా ప్రసాద్, ఏసమ్మ ప్రేమించి వివాహం చేసుకుని జగ్గంపేటలో ఉంటున్నారు. ఈ నెల 6న ఏసమ్మ తన భర్తను సినిమాకు తీసుకెళ్లమంది. సమయం అయిపోయింది తర్వాత వెళ్దాం అని చెప్పగా ఏసమ్మ కోపగించింది. అనంతరం ఆమె కనిపించకపోవడంతో శుక్రవారం గోకవరం రోడ్డులో ఉన్న పోలవరం కాలువలో ఏసమ్మ మృతదేహాన్ని గుర్తించారు. తల్లి వరలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్న సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు.

గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు

21 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

రాచపల్లి జంక్షన్ వద్ద 21 కేజీల గంజాయితో ఒక యువకుని అరెస్టు చేసినట్లు సిఐ బి.సూర్య అప్పారావు తెలిపారు. నల్గొండ జిల్లాకు చెందిన కోలా మణికంఠ గంజాయినిరవాణా చేస్తుంటాడని తెలిపారు. ఈ గంజాయిని ఒడిషా అటవీ ప్రాంతం నుండి హైదరాబాద్‌కు తరలిస్తూ పట్టుబడ్డట్టు తెలిపారు.

ప్రమాదాలపై ప్రజలకు అవగాహన

ప్రజాశక్తి-గండేపల్లి

నీలాద్రిరావుపేటలో శుక్రవారం గండేపల్లి ఎస్ఐ యువి శివ నాగబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. గ్రామంలోని ప్రజలు సైబర్ నేరాలు, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎన్‌హెచ్ 16 జాతీయ రహదారిని ఆనుకుని ఉన్నందున గ్రామస్తులంతా రోడ్డు దాటే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు.

పాఠశాలలకు ఘంటసాల పుస్తకాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

బ్రిటన్ దేశానికి చెందిన బొందిలి శ్రీనివాస నరసింగ్‌కు చెందిన బూస్టర్ కల్చరల్ ఆర్గనైజేషన్ సౌజన్యంతో గాయకుడు ఘంటసాల పుస్తకాలను మండలంలోని 7 పాఠశాలలకు పల్లెసిరి సంస్థ ప్రతినిధి మురళీధర్ అందజేశారు. ఘంటసాల గురించి విద్యార్థులు తెలుసుకోవాలని, పుస్తకం అందిస్తున్నట్లు తెలిపారు.

వైసిపి నాయకుడు బాబ్జి మృతి

ప్రజాశక్తి-తాళ్లరేవు

మండలం సుంకరపాలెంకు చెందిన వైసిపి సీనియర్ నాయకులు గంగుల బాబ్జి (45) శుక్రవారం ఆకస్మికంగా మరణించారు. అస్వస్థతగా ఉండడంతో యానాం ఆస్పత్రికి తీసుకువెళ్లగా, హాస్పిటల్ సిబ్బంది ఇసిజి తీసి వైద్యం చేస్తున్న క్రమంలోనే ఆయన గుండెపోటు వచ్చింది. తక్షణమే అంబులెన్స్‌లో కాకినాడ తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారని పార్టీ నాయకులు తెలిపారు. కుటుంబ సభ్యులను జెడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, స్థానిక ఎంపిటిసి గుత్తుల శ్రీనివాస్ పరామర్శించారు.

యానాం వార్తలు

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న యువతీ యువకులు

మాదకద్రవ్యాల అనర్థాల అవగాహన

ప్రజాశక్తి - యానాం

నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఐటిఐ కళాశాలలో యువతీ యువకులకు మాదకద్రవ్యాల వినియోగంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్ఎఒ మునిస్వామి పాల్గొని మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిప్మర్, సైకియాట్రిక్ డాక్టర్ ప్రేమ్ సాయి, రిటైర్డ్ సిఐ గూటం శివ గణేష్, ట్రాఫిక్ ఎస్ఐ నూకరాజు, ఐటిఐ ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణ సుధాకర్, యువజన అధికారి తిర్రి గోపి పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్

ప్రభుత్వ శాఖల్లో ఎంఎల్ఎ అశోక్ తనిఖీ

ప్రజాశక్తి - యానాం

స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శుక్రవారం పలు ప్రభుత్వ శాఖలను తనిఖీ చేశారు. రెవెన్యూ శాఖకు సంబంధించి ప్రజల నుండి అనేక ఫిర్యాదులు రావడంతో అధికారులను నేరుగా కలిసి, ప్రజలు పనులు మానుకుని కార్యాలయాలు చుట్టూ తిప్పించుకోవడం సబబు కాదని వారికి అవసరమైన సర్టిఫికెట్లను వీలైనంత త్వరగా అందజేయాలని సూచించారు. సోషల్ వెల్ఫేర్ శాఖ ద్వారా వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు మంజూరు చేయాలని అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసినా ఇప్పటివరకు మంజూరు పత్రాలను ఎందుకు అందజేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎఒ వెంకటరెడ్డిపై కార్యదర్శుల ఆగ్రహం

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ డిఎల్‌పిఒ కార్యాలయంలో ఎఒ వెంకటరెడ్డిపై పంచాయతీ కార్యదర్శులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కులాల ప్రాతిపదికగా పంచాయతీ కార్యదర్శులను విభజించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మహిళా కార్యదర్శుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా కార్యదర్శుల సంఘం అధ్యక్షులు జె.నరసింహ్వారావు ఆధ్వర్యంలో సుమారు పది మంది పంచాయతీ కార్యదర్శులు వెంకటరెడ్డిపై డిపిఒ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. నరసింహారావు, తూరంగి పంచాయతీ కార్యదర్శి జెవి.రమణమ్మ తదితరులు మాట్లాడుతూ వెంకటరెడ్డి కుల వివక్షతో ఎస్‌సి, ఎస్‌టి పంచాయతీ కార్యదర్శులను టార్గెట్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఆయా కార్యదర్శులపై పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదులు చేయించి వాటిని క్లోజ్ చేయాంటే డబ్బులు అడుగుతున్నారన్నారు. మహిళా కార్యదర్శుల దుస్తులపై చులకన భాగంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఫిర్యాదు చేయడానికి వచ్చిన పంచాయతీ కార్యదర్శులు

ఒకరిద్దరు కార్యదర్శులు వెంకటరెడ్డి వేదింపులతో తాళలేక ఆత్మహత్యాయత్నానికి కూడా పాల్పడడానికి సిద్ధమయ్యారని, వారిని తాము వారించామన్నారు. ఈ విషయమై రూరల్ ఎంఎలఎ నానాజీకి ఫిర్యాదు చేస్తామన్నారు.

చెవిలో పూలతో నిరసన తెలియజేస్తున్న క్లాప్ వాహన డ్రైవర్లు

చెవిలో పూలతో క్లాప్ డ్రైవర్ల ఆందోళన

ప్రజాశక్తి-కాకినాడ

బకాయి జీతాలు చెల్లించాలని క్లాప్ డ్రైవర్లు చేస్తున్న ఆందోళన శుక్రవారం 15వ రోజు చేరుకుంది. నోటికి నల్ల రిబ్బన్ కట్టుకుని చెవిలో పూలు పెట్టుకుని డ్రైవర్లు మున్సిపల్ ఆఫీస్ వద్ద నిరసన తెలిపారు. ఈ నిరసనలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ క్లాప్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించకపోతే జిల్లాలో పంచాయతీ వర్కర్లందరూ వారికి మద్దతుగా ఆందోళన చేపట్టడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించరాఉ. డ్రైవర్లకు జిఒ నెంబర్ 36 ప్రకారం వేతనాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలక వెంకటరమణ, డ్రైవర్స్ యూనియన్ నాయకులు సంతోష్, ఇస్మాయిల్, శివశంకర్, కొండబాబు, గంగాధర్, కుమార్, భైరవ స్వామి, టీ శ్రీను, దుర్గ బాబు, రాజు, సూరిబాబు మొదలైన వారు పాల్గొన్నారు.

ఇసుక కోసం వెళ్లి ముగ్గురు మృతి

మరొకరు గల్లంతు, తూర్పు లక్ష్మీపురంలో తీవ్ర విషాదం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

అడ్డతీగల మండలం బొంగరాలపాడు గ్రామం వద్ద ఏలేరు కాలువలో ఇంటి నిర్మాణానికి ఇసుక తవ్వడానికి వెళ్లిన ముగ్గురు మృతి చెందారు. మరొకరు గల్లంతయ్యారు. ఈ ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీపురం గ్రామానికి చెందిన వీరమళ్ల భూషణం ఇంటిని నిర్మించుకుంటున్నాడు. దీని కోసం ట్రాక్టర్‌తో ఇసుక తెచ్చుకునేందుకు బొంగరాలపాడుకు వీరమళ్ల భూషణం, అతని కుమారుడు వీరమళ్ల జయబాబు, మేనల్లుడు తాళ్లూరు మండలం లక్ష్మీదేవరపల్లికి చెందిన వి.చిన్నగొంతియ్య, తూర్పు లక్ష్మీపురం గ్రామానికి చెందిన చింతా శ్రీనివాస్ మరో వ్యక్తి కలిసి వెళ్లారు. ఇసుక లోడు చేస్తుండగా గమేళా కాలువలో కొట్టుకుపోయింది. గమనించి వారు గమేళా కోసం ఆలోచించకుండా ఐదుగురూ ప్రవాహంలోకి దిగారు. ఒక వ్యక్తి తప్పించుకోగా భూషణం(52), జయబాబు(26), వి.చిన్న గొంతియ్య(30), చింతా శ్రీనివాస్(16) గల్లంతయ్యారు. బంధువులు,

మృతుల కుటుంబాలను ఓదారుస్తున్న ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ

స్థానికులు గజ ఈతగాళ్ల సహాయంతో అడ్డతీగల పోలీసులు గాలింపు చేపట్టారు. జయబాబు, చిన్న గొంతియ్య, శ్రీనివాస్ మృతదేహాలను గుర్తించారు. వీరమళ్ల భూషణం ఆచూకీ ఇంకా తెలియరాలేదు. చీకటిగా ఉండటంతో సహాయ చర్యలు కష్టతరంగా మారాయి. ఘటనా స్థలానికి ప్రత్తిపాడు ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ, రంపచోడవరం ఎంఎల్ఎ మిరియాల శిరీష, ఐటిడిఎ అధికారులు చేరుకున్నారు. మృతుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని ఎంఎల్ఎ తెలిపారు. గల్లంతైన భూషణానికి భార్య లక్ష్మి, ముగ్గురు కుమారులు ఉన్నారు. రెండో కుమారుడు జయబాబు ఈ ఘటనలో మృతి చెందాడు. మరో మృతుడు శ్రీనివాస్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు మృతి చెందడంతో తీవ్ర విషాదం నెలకొంది.

మృతులు

శ్రీనివాస్ | గొంతియ్య | జయబాబు

సిపిఎం రూరల్ కన్వీనింగ్ కమిటీ సభ్యులు

సిపిఎం రూరల్ కమిటీ కన్వీనర్‌గా తిరుమలశెట్టి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

సిపిఐ(ఎం) కాకినాడ రూరల్ మండల కమిటీ కన్వీనర్‌గా తిరుమలశెట్టి నాగేశ్వరరావు తిరిగి ఎన్నికయ్యారు. స్థానిక ఇంద్రపాలెం జానకమ్మ కళ్యాణ మండపంలో ఆర్ఎస్ నగర్‌లో పెద్దింశెట్టి రామకృష్ణ, నాగదేవి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన మహాసభలో కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా తిరుమలశెట్టి నాగేశ్వరరావు, కన్వీనింగ్ కమిటీ సభ్యులుగా పి.రామకృష్ణ, వి.సూర్యం, సిహెచ్.విజయ్ కుమార్, టి.రాజా, సిహెచ్.అజయ్ కుమార్, పద్మ ఎన్నికయ్యారు. మహాసభలో ప్రతినిధులు ప్రజా సమస్యలపై ఎనిమిది తీర్మానాలు ప్రవేశపెట్టగా చర్చించి ఆమోదించారు. విలీన గ్రామాల సమస్యలు పరిష్కరించాలని, కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. జుత్తుగ శ్రీనివాసరావు, వి.చంద్రరావు, సాహిత్, ఎంవి.రమణ, లక్ష్మి, చింతపల్లి వెంకట రమణ మాట్లాడారు.

శివన్నారాయణపై అనుచిత వ్యాఖ్యలు తగవు

ప్రజాశక్తి- తాళ్లరేవు

పి.మల్లవరం పంచాయతీ పత్తిగొందిలో మాజీ సర్పంచ్ కుడుపూడి శివన్నారాయణ పేదల కోసం కళ్యాణ మండపం నిర్మించారని, ఆ నిర్మాణంపై, శివన్నారాయణపై సోషల మీడియాలో కొందరు అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని పలువురు హితవు పలికారు. గ్రామస్తులు పెచ్చెట్టి సత్యనారాయణ, కాదా సాయిబాబా, అనుసూరి శ్రీను, న్యాయవాది యడ్ల కుటుంబరావు తదితరులు శివన్నారాయణ స్వగృహం వద్ద నుంచి వెళ్లి ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజును కలిసి పరిస్థితిని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, మట్టపర్తి నూకరాజు, మేడిశెట్టి లక్ష్మి, విత్తనాల సత్యవతి, దున్న ఎల్లారావు, దున్న మురళి, గుత్తుల సత్యనారాయణ, రాము, కొప్పుల అబ్బులు పాల్గొన్నారు.

విస్తృత ప్రచారంతో బాల్యవివాహాల నిరోధం

ప్రజాశక్తి - పెద్దాపురం

బాల్యవివాహాల వల్ల అనర్థాలపై విస్తత ప్రచారం నిర్వహించడం ద్వారా బాల్య వివాహాలను అరికట్టవచ్చని పెద్దాపురం ఎస్ఐ బి.మౌనిక అన్నారు. శుక్రవారం స్థానిక మండల కార్యాలయంలో బాల్య వివాహాల నిరోధంపై నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బాల్య వివాహాలు జరుగుతాయని ముందుగానే గుర్తించి సకాలంలో చర్యలు తీసుకుంటేనే బాల్య వివాహాలను అరికట్టగలుగుతామన్నారు. ఈ విషయంలో అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నవారు జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్.వెంకటరావు, పిఒ జె.విజయ రాజు, చైల్డ్ హెల్ప్‌లైన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు గుర్తిస్తే చైల్డ్ హెల్ప్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 ద్వారా సమాచారం తెలియజేయవచ్చన్నారు. తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి, సత్యనారాయణ మూర్తి, రమణ, పాల్గొన్నారు.

చిన్నారికి వివిఎస్ విద్యార్థుల ఆర్థిక సాయం

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

వివిఎస్ విద్యాసంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులు అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారికి తమ వంతుగా శుక్రవారం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఉప్పాడ గ్రామానికి చెందిన బొందు అనూష కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ అత్యవసర చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరగా విషయాలు తెలుసుకున్న వివిఎస్ విద్యార్థులు అనిశెట్టి బుల్లబ్బాయి రెడ్డి ఫౌండేషన్ తరపున బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించినట్లు వివిఎస్ విద్యాసంస్థల అధినేత అనిశెట్టి కృష్ణారెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో రెడ్డి ఫౌండేషన్ నుంచి మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.

నమ్మకమైన వైద్యం అందించాలి

ప్రజాశక్తి-కాకినాడ

ఆసుపత్రికి వస్తే వైద్యం బాగా అందిస్తారని నమ్మకం కలిగించేలా రోగులకు వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి పి సత్యకుమార్ సూచించారు. శుక్రవారం కాకినాడలోని నూకాలమ్మ గుడి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మెడ్వే సంజీవిని ఆసుపత్రిని మంత్రి సత్య కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం వైద్యం పేదలకు చాలా దూరంలో ఉందన్నారు. దాని వల్ల పేద ప్రజల రకాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పేద ప్రజలు ఇబ్బంది కలగకుండా రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక వసతులను, సేవలను పెంచి వాటిని మెరుగుపరుస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ ఎంఎల్ఎ పంతం వెంకటేశ్వర రావు, సిటీ ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వర రావు, మెడ్వే వ్యవస్థాపకుడు టి.పలనియప్పన్, ఆసుపత్రి అధినేత డాక్టర్ నెక్కంటి సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

ఎంఎల్‌సి ఎన్నికలకు సహకరించాలి

ప్రజాశక్తి-కాకినాడ

ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు కోరారు. ఎన్నికలకు సంబంధించి శుక్రవారం ఆయా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. నవంబరు 11న ఎన్నికల నోటిఫికేషన్ జారీ అవుతుందన్నారు. నవంబరు 18 వరకు నామినేషన్లు స్వీకరిస్తారని, 19న నామినేషన్లు పరిశీలన ఉంటుందని, 21న నామినేషన్లు ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. డిసెంబరు 5న పోలింగ్, డిసెంబరు 9న ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఈ దృష్ట్యా తూర్పు, పశ్చిమ గోదావరి ఉమ్మడి జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఆప్ నుంచి ఎన్.శివరామకృష్ణ, బిఎస్‌పి నుంచి ఎస్.అప్పారావు, బిజెపి రంబాల వెంకటేశ్వరరావు, సిపిఎం నుంచి కె.వీరబాబు, కాంగ్రెస్ పార్టీ నుంచి బి.జయ ప్రకాష్, టిడిపి నుంచి జి.సాయిబాబా, వైసిపి నుంచి ఆర్.వెంకటేశ్వరరావు, డిఎస్‌పి కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో పోరాడాలి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

దోపిడీ, పీడన, అసమానతలు లేని సమాజం కోసం అమరుల స్ఫూర్తితో పోరాడాలని ఎపిఆర్‌సిఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపునిచ్చారు శుక్రవారం చేబ్రోలు గ్రామంలో భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం భారత విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరులను స్మరించుకుంటూ అమరవీరుల సంస్మరణ సభ, ప్రదర్శన నిర్వహించారు. ఎఐఎఫ్‌టియు జిల్లా నాయకులు డి.నారాయణ మూర్తి అధ్యక్షత వహించగా వీరాంజనేయులు మాట్లాడారు. పోరాటాల్లో అశువులు బాసిన అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు. సభ అనంతరం గ్రామంలో ఎర్రజెండాలు చేతపట్టి ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లూరి రాజబాబు, కుంచే అంజిబాబు, మడికి సత్యం, బొచ్చ యేసు, గుడాల చార్లెస్, కేశవరపు వీరన్న, గొర్లశివ, దరిసే చంటి, కొరకంటి తాతీలు, బోడపాటి విష్ణు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ కాకినాడ IV వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 669/2019

Between:

దూళ్ళ వరలక్ష్మి -వాది

AND

మాదారపు విజయకుమార్, ప్రైవేటు ఎంప్లాయి, S/o. (లేటు) సుబ్రహ్మణ్యం, తిమ్మాపురం గ్రామం, కాకినాడ రూరల్ మండలం. -ప్రతివాది

మీకు పై కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు, నోటీసులు పంపించినను సదరు నోటీసులు మీరు బుద్ధిపూర్వకముగానే నోటీసు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు ది. 13-11-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాకు మీరు స్వయంగా గాని, అడ్వకేటు ద్వారా గాని పైన తెలిపిన కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10.30 ని॥లకు హాజరు అయి మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపరచుకొనవలెను. లేని యెడల పై నెంబరు దావాలో మీకు పరోక్షముగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

సిహెచ్.శ్రీనివాసకుమార్
అడ్వకేటు, పిఠాపురం
సెల్: 9759269999

నూతనంగా ఎన్నికైన మత్స్యకారుల కమిటీ

మత్స్యకారుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కోటనందూరు

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని టిడిపి నాయకులు అంకమరెడ్డి బుల్లిబాబు అన్నారు. శుక్రవారం అల్లిపూడిలో జిల్లా ఫిషరీస్ అధికారి కె.కరుణాకర్‌రావు మత్స్యకార సొసైటీ ఎన్నిక అధికారి కర్రి రామకృష్ణ సమక్షంలో అల్లిపూడి మత్స్య సహకార ఎన్నికలు నిర్వహించారు. అల్లిపూడి గ్రామ మత్స్యకార సంఘం అధ్యక్షులుగా పడాల శివ, ఉపాధ్యక్షులుగా పత్తికొండ సత్యనారాయణ, సెక్రటరీగా నక్క కామరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రుత్తల శ్రీనివాసు, టిడిపి నాయకులు అంకంరెడ్డి గోపి పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SAYYAPARAJU PRUDHVI RAJU, S/o. S.SUBBA RAJU, D.No. 4-148, Opposite Surya Chandra School, Sethanagaram Mandal, China Kondepudi, E.G.District, A.P. I have changed my name from **SAIPARAPU PRUDHVI RAJU** (Old Name) to **SAYYAPARAJU PRUDHVI RAJU** (New Name). Hence forth Iam being called **SAYYAPARAJU PRUDHVI RAJU,** S/o. S.Subbaraju for all purpose.

దస్తావేజులు పోయినవి

కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, జగ్గంపేట గ్రామానికి చెందిన కొల్లూరి దయారత్నం, W/o. శివరామకృష్ణకు చెందిన శెటిల్‌మెంట్ దస్తావేజు పడిపోయినది. **సర్వే నెం. 34-1 లో య. 0.05 ట్లు** సంబంధించిన దస్తావేజులు జిరాక్స్ నిమిత్తం తీసుకొని వెళ్ళుతుండగా మార్గ మధ్యలో పడిపోయినవి. దొరికినవారు ఈక్రింది ఫోన్ నెంబరుకు తెలుపగలరు.

సెల్: 99121 43124

మహారాజశ్రీ 4వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, కాకినాడ

ఓ.పి. నెంబర్ 241/2023

Between:

గుండుపల్లి వీర వేణి @ వినయరత్నం -పిటిషనర్

మరియు

గుండుపల్లి దీనరాజు, తండ్రి: కామరాజు, వయస్సు 37 సం॥రాలు, ఇంటి నెంబర్: 4-105, రామేశ్వరం, పెదపూడి మండలం, కాకినాడ, కాకినాడ జిల్లా. -రెస్పాండెంట్

సదరు పై నెంబర్ విడాకుల కేసులో మీరు రెస్పాండెంట్ అయ్యి ఉన్నారు. పై నెంబర్ దావాలో శ్రీ కోర్టు వారి నుండి మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోకుండా మీరు కాలయాపన చేయుచున్నారు. పై నెంబర్ దావా **ది. 19-11-2024వ సం॥ తేదీన వాయిదా అయి ఉన్నది.** కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పై దావా తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియపరచటమైనది.

కారిపల్లి శ్రీరామచంద్రమూర్తి
కాకినాడ పిటిషనర్ తరపు న్యాయవాది
9-11-2024 కాకినాడ, సెల్: 8019991957

వ్యవసాయ భూమి తాలూకా ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం మండలం, వేగాయమ్మపేట శివారు, కుందాలమ్మ చెరువు కాపురస్తులు చొల్లంగి వెంకట రాజు (లేటు) కుమారుడు చొల్లంగి వెంకట రామారావు కుందాలమ్మ చెరువు మా ఇంటి పని పరిశీలించుకుని తిరిగి ఇంటికి వెళుచుండగా ఆర్.టి.సి. కాంప్లెక్స్ వద్దకు వచ్చేసరికి నాయొక్క దస్తావేజులు మరియు నాభార్య శ్రీమతి చొల్లంగి సుదర్శిని యొక్క దస్తావేజులు ఒరిజినల్ బ్యాగ్ పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. నా యొక్క బ్యాగ్ (దస్తావేజులు నెం.1 చొల్లంగి వెంకట రామారావు S/o. వెంకటరాజు మరియు నా భార్య దస్తావేజులు 1) నెం. 2025/2001, 2) నెం. 2024/2001 గలవి ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు ఇవ్వగలరు.

చొల్లంగి వెంకట రామారావు
S/o. వెంకటరాజు, డో.నె. 5-15
కుందాలమ్మ చెరువు, వేగాయమ్మపేట గ్రామ పంచాయతీ
రామచంద్రపురం మండలం
డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్ నెం.9959187037

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కొత్తపేట

E.P. 2/2021, O.S. 110/2010

Between:

గంజి సత్యనారాయణ, వగైరా -DHr /వాదులు

మరియు

సమయమంతుల వెంకటేశ్వరరావు, వగైరా -JDrs /ప్రతివాదులు

To:

JDr-3: సమయమంతుల తపస్వి ఆండాళ్, W/o. వెంకటేశ్వరరావు, హిందూ, 28 సం॥లు, గృహిణి, డో.నెం. 6-50, ర్యాలి గ్రామం, ఆత్రేయపురం మండలం, కోనసీమ జిల్లా.

మీకు పై గ్రంధములో ఎన్ని పర్యాయములు సమను పంపినప్పటికీ మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ద్వారా మీకు నోటీసు అమలుకు ఆర్డరు వేసినారు. కావున మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 02-12-2024వ తారీఖున ఉదయం గం॥ 10.30 నిమిషములకు** స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క వాదనను తెలుపుకోవలసినది. లేని యెడల మీకు పరోక్షమున తీర్మానము చేయబడును అని తెలియచేయడమైనది.

T.M.K.SARMA, Advocate
Kothapeta, Cell: 9849564708